నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శుక్రవారం 20 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 20, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12




మంగోల్ వద్ద మంచినీటి శుద్ధీకరణ ట్యాంకు

2

# భగీరథ ప్రయత్నం

### మంగోల్ వద్ద భారీ నీటిశుద్ధి ప్లాంట్

- రూ.1,212 కోట్లతో నిర్మాణం
- ఆరు జిల్లాలకు ఇక్కడి నుండే నీటి సరఫరా
- 872 గ్రామాలకు ప్రారంభమైన శుద్ధినీటి సరఫరా
- సీఎం కేసీఆర్ కృషితో ఇంటింటికీ జలాలు

**అపర భగీరథుడు సీఎం కేసీఆర్** మదిలో పురుడుపోసుకున్న మిషన్ భగీరథ ప్రజల దాహార్తిని తీరుస్తున్నది. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా కొండపాక మండలం మంగోల్ వద్ద రూ.1,212 కోట్లతో భారీ నీటిశుద్ధి ప్లాంట్‌ను నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌తో 1922 గ్రామాలకు లబ్ధి చూకూరనుండగా.. ఇప్పటికే 872 గ్రామాలకు శుద్ధి చేసిన జలాలలను సరఫరా చేస్తున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 2048లో ఉండే జనాభా, అవసరాలకు అనుగుణంగా ప్లాంట్ నిర్మాణం చేపట్టారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి ఏటా 10 టీఎంసీల నీటిని తీసుకొని, శుద్ధి చేసి చుట్టుపక్కల గల ఆరు జిల్లాల్లోని 12 నియోజకవర్గాలకు మంచినీటిని సరఫరా చేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ముందుచూపుతో చేపట్టిన ఈ ప్లాంట్‌తో వచ్చే తరాలకు మంచినీటి కష్టాలు శాశ్వతంగా దూరం కానున్నాయి.

*– గజ్వేల్, అక్టోబర్ 19*

# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

ఎన్నికలప్పుడే వచ్చే నాయకులకు గుణపాఠం చెప్పాలి

8



కేశవాపూర్‌లో ఎమ్మెల్యేకు బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

- ఎన్నికల తర్వాత గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తాం
- అడుగడుగునా ప్రజల ఆదరణ
- హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్
- అక్కన్నపేట మండలంలో ఎన్నికల ప్రచారం

**తన హయాంలో హుస్నాబాద్** నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, మరోసారి ప్రజలు దీవించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. గురువారం అక్కన్నపేట మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గంలో మౌలిక వసతులు, సాగునీటి ప్రాజెక్టులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును విజయవంతంగా కొనసాగించామన్నారు.గిరిజన తండాలను, అనుబంధ పల్లెలను గ్రామ పంచాయతీలుగా చేయడంతో స్వయం పాలన సాగుతున్నదని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయిందని, ఎన్నికల తర్వాత సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని చెప్పారు.

*– అక్కన్నపేట, అక్టోబర్ 19*

# మార్కెట్‌కు పండుగ శోభ

**బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో** జిల్లాలోని ప్రధాన పట్టణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. బట్టల దుకాణాలు, బ్యాంగిల్ స్టోర్స్, వివిధ దుకాణాలు ప్రజలతో కిక్కిరిసిపోతున్నాయి. యువకులు మెన్స్‌వేర్‌లలో వారికి నచ్చిన దుస్తులు కొనుగోలు చేస్తుండగా.. ఆడబిడ్డలకు ఇష్టమైన బతుకమ్మ పండుగ కోసం మహిళలు ఆభరణాలు, బ్యాంగిల్స్ కొనుగోలు చేస్తున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి నిత్యం ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి షాపింగ్ చేస్తుండడంతో పట్టణాలు సందడిగా మారుతున్నాయి.

*– సిద్దిపేట కమాన్, అక్టోబర్ 19*



సిద్దిపేటలోని ఓ వీధిలో ప్రజల సందడి

2



# సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి
- గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ పట్టణ కార్యకర్తలతో సమావేశం
- బూత్‌స్థాయి నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని పిలుపు

8

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

- సిద్దిపేట కలెక్టరేట్‌లో అట్టహాసంగా బతుకమ్మ సంబురాలు
- పాల్గొన్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ దంపతులు, మహిళా ఉద్యోగులు



కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న కలెక్టర్ పీజే పాటిల్, మహిళా ఉద్యోగులు